Regd. No. H.N.L. 18

9-4-1993 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 64 సంచిక :15 విడిప్రతి : రు. 2.00 లు

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట రామానాయుడు

## శేషన్ పెట్టిన టెన్షన్ ఎంతో !

పాణ్యం ఉపఎన్నిక ప్రకటన దగ్గర నుంచి కూడా ఎన్నికల కమీషన్ ప్రధానాధికారి శేషన్ అందర్నీ టెన్షన్‌లో పెడ్తూ వచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కోట్లను శేషన్ పరేషాన్ చేస్తూ వచ్చారు. కోట్ల కేంద్రంలో న్యాయ శాఖ మంత్రిగా వుండగా శేషన్‌ను తొలగించటమే శేషన్ ఆగ్రహానికి కారణమంటున్నారు. 1993 ఏప్రిల్ 9 తేదీ లోగా కోట్ల అసెంబ్లీకి ఎన్నిక కావల్సి వుండగా ఓటర్ల జాబితా సవరణ కాని కారణంగా ఆ తేదీలోగా ఉపఎన్నిక జరగటానికి వీలు కాదని మొదట్లో శేషన్ కాలు అడ్డం పెట్టారు. అయితే ప్రధాన మంత్రి జోక్యంతో ఆ తర్వాత గడువులోగా ఎన్నికలు పెట్టేందుకు అతి కష్టం మీద శేషన్ అంగీకరించారు. ఎన్నికల తేదీ ప్రకటించిన ప్పటి నుండి శేషన్ పాణ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూనే వున్నారు. ముఖ్యమంత్రితో సహా పలువురు కాంగ్రెస్ వారికి సైతం ఎన్నిక సక్రమంగా జరుగుతుందా అన్న 'భయం' పట్టుకున్నదంటే 'శేషన్' పెట్టిన టెన్షన్ ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చివరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసినా ముందుగా ప్రకటించినట్లు మరునటి ఉదయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభం కాకుండా మధ్యాహ్నం వరకు నిలిపేయటం కూడా శేషన్ జాలమే. మరునటి రోజు ఉదయం ఆరు గంటల కల్లా ఓట్ల లెక్కింపు పూర్తయినా పది గంటల వరకు అధికారికంగా ఫలితాన్ని ప్రకటించ కుండా శేషన్ నిలిపేశారు. శేషన్ ప్రవర్తన వల్ల ముఖ్యమంత్రి క్షణక్షణం టెన్షన్ ఫీలయ్యారు. చిట్ట చివరకు ఫలితాల్ని ప్రకటించాల్సిందిగా శేషన్ నుంచి ఫ్యాక్స్ ద్వారా సందేశం రావడంతో కోట్ల ఊపిరి పీల్చుకున్నారు.

### 'కోట్ల' కు శేషన్ 'థ్యాంక్స్'

'కోట్ల' తన పై చేసిన విమర్శలకు ఎన్నికల ప్రధానాధికారి శేషన్ కృతజ్ఞతలు తెలిపారు. ''ముఖ్యమంత్రి దయతో నా పై చేసిన వ్యాఖ్యలకు పూర్తిగా కృతజ్ఞుడ్ని'' అంటూ శేషన్ వ్యంగ్యంగా ఎత్తిపొడిచారట. వీరి వివాదం ఎంత వరకు పోతుందో, ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాలి మరి!

### పొగడ్తల ముఖ్యమంత్రి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డికి ఎమ్మెల్యేలు కొత్తగా నిక్‌నేమ్ పెట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎవరైనా తనను పొగుడుతుంటే ముఖ్యమంత్రి రెండు చెవులకు పని బెట్టి మరీ వినేవారట. అందుకే ఆయనను ముద్దుగా ''పొగడ్తల ముఖ్యమంత్రి'' అని పిలుచుకుంటున్నారు. ముఖ్యమంత్రిని ఎవరైనా పొగడ్తుంటే టైమ్ అయిపోయిందని స్పీకర్ వారిస్తే కోట్లకు ఎక్కడ లేని కోపం వస్తోందట. ''ఆయన్ను మాట్లాడనివ్వండి... ఎందుకు అపుతారు'' అంటూ ముఖ్యమంత్రే స్వయంగా కలిగించుకొని స్పీకర్‌ను అభ్యర్థిస్తుండటంతో, సిఎం 'వీక్‌నెస్' తెలుసుకున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు మహా ప్రభో అంటూ దండకాల వల్లిస్తున్నట్లు వినికిడి.

## ఇద్దరికీ ఆశా భంగమే

ముందుగా ఊహించినట్లే పాణ్యంలో ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి సునాయాసంగా విజయం సాధించారు. అయితే శ్రీ కోట్లకు లక్షకు పై చిలుకు మెజారిటీ తెప్పిస్తామని ప్రకటనలు చేసిన కాంగ్రెస్ వారికి మాత్రం ఆశాభంగమే మిగిలింది. కోట్ల తన సమీప ప్రత్యర్థి, తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి రేణుక చౌదరి పై 31,611 ఓట్ల ఆధిక్యతను మాత్రం సాధించ గలిగారు. ఊరు గాని ఊరైనా, అనామక అభ్యర్థి అనుకున్న రేణుకకు 35, 695 ఓట్లు పోలైనందుకు కాంగ్రెస్ వాళ్లు నాలుక కరుచుకున్నారు. పాణ్యం నియోజక వర్గంలోని 19 పోలింగ్ కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ కనీసం పోలింగ్ ఏజెంట్లను కూడా పెట్టుకోలేక పోవడంతో కోట్ల విజయానికి మార్గం సునాయాసమైంది. కోట్ల స్వయంగా ప్రచారానికి వెళ్లక పోయినా, ఆయన తరపున మందీ మార్బలం పాణ్యంలో 'పాగా' వేసి మరీ ఎన్నికల తంతు నిర్వహించారు. మొదట్లో పాణ్యంలో ఎదురు లేదనుకున్న ముఖ్యమంత్రి సైతం ఆ తర్వాత పాణ్యం పై ''ప్రత్యేక'' దృష్టిని కేంద్రీకరించారు. పాణ్యంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్టీ రామారావు సుడిగాలి పర్యటన తర్వాత కాంగ్రెస్ వారిలో కలకలం మొదలైంది. ఏ మాత్రం అశ్రద్ధ జేసినా ''చేయి'' జారే ప్రమాదం వుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి వర్గీయులు గుర్తించి పాణ్యం పై పట్టు సాధించడానికి సకల శక్తుల్ని సమాయత్తం చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపు పై ఆశ పెట్టు కోలేదు కాని కేంద్ర ఎన్నికల కమీషనర్ శేషన్ తీరు పై ఎన్నో ఆశలు పెంచుకున్నది. చివరకు తెలుగుదేశం ఆశలు అడియాసలై కోట్ల విజయు డయ్యారు.

> లక్షనుకున్న మెజారిటీ కాస్త 30 వేలకు దిగింది; శేషన్ ఏదో చేస్తా డనుకున్న ఆశ అడియాసైంది!

### ఆడలేక మద్దెల ఓడు

పాణ్యం నియోజక వర్గంలోని 19 పోలింగ్ కేంద్రాల్లో కనీసం పోలింగ్ ఏజెంట్లనైనా పెట్టుకోలేని బలహీన స్థితిలో వున్న తెలుగుదేశం, ఎన్నికలో అక్రమాలు జరిగాయంటూ ఘోషించడం ఆడలేక మద్దెల ఓడన్న సామెత వలె వుంది. రామారావు ప్రచార సభలకు జనం విపరీతంగా వచ్చినప్పటికీ ఓట్లు వేయడానికి ఎవరూ ముందుకు రాలేదన్నవాస్తవం స్పష్టంగా కనిపిస్తుంది.

కొరవ 8 పేజీలో


## NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

రోహిణీనగర్, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు - 524 003.

EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93

**EAMCET - 93 షార్టు టర్మ్ కోచింగ్**

EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93 EAMCET - 93

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షలకు 16.4.93 నుండి క్లాసులు ప్రారంభం

- ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు
- అనుభవజ్ఞులు మరియు ప్రతిభావంతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించబడును.
- బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి గలదు.

డే స్కాలర్లకు ప్రవేశము గలదు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

పూర్తి వివరాలకు **NCS** ఆఫీసు నందు సంప్రదించండి

కె.యస్. రావు
కరెస్పాండెంట్
Ph: 23538

# పినాకి తీరం

## పదివేల వుపన్యాసాలు!

అమ్మ బాబోయ్ పదివేల ఉపన్యాసాలు! నమ్మడానికి శక్యంగాని నిక్కమైన నిజం ఇది. గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు ఎదిగిన రాజకీయ నాయకులైతే, స్వాతంత్ర్య పోరాటపు రోజుల నాటి పెద్దలైతే, రజతోత్సవాలు, స్వర్ణోత్సవాలు జరుపుకున్న అమాత్యవర్యులైతే ఇన్ని వేల ఉపన్యాసాలు చేయడానికి అవకాశం వుంటుంది. అవకాశమే గాని అంత పెద్ద సంఖ్యను చేరి వుంటారని చెప్పలేము. అటువంటిది ఒక పత్రికా రచయిత తన ఆరు పదుల జీవితంలోనే అంతటి ఘనకార్యాన్ని చేయగలిగాడంటే సామాన్య మానవ పాత్రికేయునికి సాధ్యమైన పని కాదు. అనితర సాధ్యమైన, అందునా పత్రికా రచనా వ్యాసంగంలో నిమగ్నులైన శ్రీ తుర్లపాటి కుటుంబ రావు ఆ లక్ష్యాన్ని సాధించి తెలుగు పత్రికా రంగంలో చరిత్రను సృష్టించాడు. అటువంటి అసమాన వక్తకు సన్మానమంటే జర్నలిస్టులందరికీ సంతోష దాయకం. జర్నలిస్టులకి ఆనందం కల్గించ గలిగిన జర్నలిస్టు తుర్లపాటి ధన్యుడు.

పదివేల వుపన్యాసాలు చేయడం ఒక అసాధారణ విషయమైతే, ఇంత కాలం ఇన్నేళ్ళ ఆ వుపన్యాసాలన్నింటిని లెక్కగట్టి ఇన్ని వేలని తేల్చడం. వుపన్యసించడం కంటే కష్టతరమైన పనేమోననిపిస్తుంది. రచయితగా ఆధునిక వ్యాస అని, వుపన్యాసాలకు సభా కేసరి అనే బిరుదు ప్రదానం జరిగినట్లే, ముచ్చటగా మూడవదిగా గణాంక చక్రవర్తి అనే లేక మరొకటో బిరుదు ఇచ్చి వుంటే బాగుండేది. ఆ బిరుదు ప్రదానం మొన్న 4 వ తేది జరిగి వుంటే సన్మానానికంటే, పర్సు బహూకరణ కంటే, ప్రశంసోపన్యాసాల కంటే ఎంతో సముచితంగా వుండేది. ఎవరికీ అటువంటి ఆలోచన ఎందుకు రాలేదో, ఆ బిరుదాలంకరణ ఎందుకు జరగలేదో మరి! రచయితగా తుర్లపాటికి 1978 లో త్రి దశాబ్ది వుత్సవం; 1988 లో చతుర్దశాబ్ది వుత్సవం; మొన్న పదివేల వుపన్యాసాలు పూర్తి చేసిన సందర్భంలో అభినందన సన్మాన సత్కార వుత్సవం జరిగాయి. పదివేల ప్రసంగాలను గుర్తు పెట్టుకో గలిగిన ధారణా శక్తికి ప్రశంసగా మరో అవకాశాన్ని తీసుకొని బిరుదు ఇవ్వ గలిగితే తుర్లపాటి పరిపూర్ణ అలంకృతుడైనట్లుగా వుంటుంది.

తుర్లపాటిలో జర్నలిస్టుగా విశేషణాలున్నాయి. వేగంగా పరుగిడే కలం; అనర్గళమైన వాక్కు; సద్యస్ఫురణత్వం. ఏ జర్నలిస్టులో ఈ మూడు సద్గుణాలు ఒదుగుతాయో అతడు విజయవంతుడైన జనరంజకుడైన జర్నలిస్టు అవుతాడు. అందువల్లనే ఆయన నాలుగు పదుల జర్నలిస్టు జీవిత పరిపూర్తి సందర్భంలో ముఖ్యుల సందేశాలన్నీ ఆ విశేష గుణాల మీదనే కేంద్రీకృతమైనాయి.

ఇది స్తవం కాదు – వాస్తవం అంటూ మల్లెమాల కలం గుబాళింపు - "జన రంజకంగా మాట్లాడటం అతను కృషితో సాధించుకున్న వరం; వర్తమాన రాజకీయ వేత్తలను వార్తల్లోని వ్యక్తులుగా మలచడం అతని కలానికి అనవాయితీ; నిత్య సత్కారపు యోగ్యతన్న మాట అక్షరాలా అతనికి వర్తించే బిరుదు"

"కుటుంబరావు గారు వుపన్యసిస్తానే పుట్టారా అనిపిస్తుంది" - అంటారు పాతికేళ్లకు పైగా ఒకే పత్రికలో, ఒకే చోట, నిత్యం ఒకరినొకరు చూచుకుంటూ సహచరులుగా పనిచేస్తున్న ఆంధ్రజ్యోతి సంపాదకుడు నండూరి రామమోహనరావు.

"ప్రెస్ – పిక్చర్– ప్లాట్ ఫారం తుర్లపాటి చేతిలోని పదునైన ఆయుధాలు" - శ్రీ వందేమాతరం రామచంద్ర రావు.

"మంచి జర్నలిస్టే కాక గొప్ప వుపన్యాసకుడు కూడా అని తెలుసుకున్నాను. ఈ రెండు విశిష్టతలు ఒకే వ్యక్తిలో – అందులో జర్నలిస్టులలో వుండడం అరుదు" -నేషనల్ హెరాల్డ్ సంపాదకుడు కె.సి. చలపతిరావు వువాచ.



31-7-88
40 ఏళ్ల జర్నలిజం జీవితం పూర్తి అయినపుడు....



4-4-93
పదివేల వుపన్యాసాల పూర్తి సందర్భంలో ....

"ఆధునిక వ్యాస", "సభాకేసరి" తుర్లపాటి

"అభినవ వ్యాస" - దాశరథి ఇచ్చిన బిరుదు.

"అటు వ్యాసమైనా, ఉపన్యాసమైనా, అటు చలోక్తి చాలనమైనా, రాజకీయ రహస్యోక్తుల మైనా ఘటిత స్ఫూర్తితో జరిపే ఘనపాఠి శ్రీ తుర్లపాటి" - సి.నా.రె.

ఈ విధంగా తుర్లపాటి మీద కురిసిన ప్రశంసా జల్లులు ఆయన్ను తడి పేసి వుంటాయి; వుక్కిరి బిక్కిరి చేసి వుంటాయి.

తుర్లపాటిని "రెడీ రెకనర్" అని పురాణం సుబ్రహ్మణ్య శర్మ, "ప్రొఫెసర్ ఆఫ్ ప్రొఫైల్స్" అని ఎవరో ఒక ప్రసిద్ధ జర్నలిస్టు అభివర్ణించారు. ఆ ప్రశంసలలో గానీ, అభివర్ణనలలో గాని ద్వంత కూడా అతిశయోక్తి లేదు.

నేను సాధారణంగా నెల్లూరు వదలని కూపస్త మండూకాన్ని; నెల్లూరుకు వచ్చే ముఖ్యులను కూడా చూడని బద్ధగస్తుణ్ణి; తుర్లపాటి వుపన్యాసాన్ని ఒకే ఒక్కసారి విన్నాను. అదీ నెల్లూరులోనే; అది రాజకీయ వుపన్యాసమో, మరొకటో కాదు. 1980 లో మాగుంట వారి సినిమా హాళ్లత్రయ (కృష్ణ, కావేరి, కళ్యాణి) ప్రారంభోత్సవ సభలో; తుర్లపాటి ఆ సభలో వుపన్యాసకుడుగా, వ్యాఖ్యాతగా కూడా వ్యవహరించారు. ప్రారంభకులు ఎన్టీరామారావు, ఆనాటి రెవిన్యూ శాఖ మంత్రి జనార్దన రెడ్డి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు కూడా పాల్గొన్నారు. తుర్లపాటి వాగ్ధాటే కాదు,

కొరవ 10 పేజీలో



# జవహర్‌భారతికి ఆ మంచిరోజులు మళ్లీ వస్తాయా!

## ఎన్ని సమావేశాలు పెట్టినా దండగే; దండించే ధైర్యం కల్గినప్పుడే ఏదైనా దారికి వచ్చేది!

కావలి జవహర్ భారతికి మళ్లీ ఆ పాతవైభవం తీసుకొని రావాలనే తలంపుతో రెక్టార్ శ్రీ డిఆర్ మూడురోజుల పాటు పౌరులతో, ప్రముఖులతో సమావేశాలు జరిపారు. ఆయనకది అలవాటు. ప్రతి ఏటా ఇటువంటి మీటింగొకటి పెట్టి, ఏవో కొన్ని తీర్మానాలు చేసి, ఆ తర్వాత వాటిని చెత్త బుట్టలో విసిరేసి, పాత పద్ధతుల్లోనే నడిపించేస్తుంటారు. ఎన్ని సమావేశాలు పెట్టినా జవహర్ భారతికి జీర్ణోద్ధరణ జరుగుతుందా? నిజంగానే ఆ మంచిరోజులు తిరిగి వస్తాయా? నమ్మకంలేదు.

పాతికేళ్ళ క్రితం కావలి కాలేజి అంటే ఎంత పేరు జిల్లాలో, రాష్ట్రంలో కూడా! పాలక వర్గం, అధ్యాపక బృందం, తల్లి దండ్రుల సంఘం ఒక సంఘటిత శక్తి వలె పనిచేసేవి. ఇటు పిల్లల్లో, అటు అయ్యవార్లలో ఉక్కు వంటి క్రమశిక్షణ; పొల్లు పోయే వారు కారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జవహర్ భారతి విద్యార్థి అంటే అదొక ప్రత్యేక గౌరవం; ఆమాట చెప్పుకోవాలంటే గర్వం కూడా! అంతటి మహత్తర సంస్థకూ గ్రహణం పట్టింది. రెక్టార్ కళ్లముందే ఆ మహసౌధం చెదలు పట్టిపోయింది. చదువుల నిలయం కాస్త చదువుల ఖార్ఖానాగా మారింది. అయ్యవార్ల శ్రద్ధ అంతా అదనపు ఆదాయాల మీద; కోచింగ్ సెంటర్లలోనే వారి పుణ్యం కాలం గడిచి పోతున్నది; పిల్లల సంఖ్య పెరిగిపోయింది. ఎవరు క్లాసులకు వస్తున్నారో, ఎవరు రావడంలేదో చూడడం అసాధ్యం. సీనియర్ లెక్చరర్లంతా సెలవులు పెట్టి, రాజీనామాలు చేసి కోచింగ్ సెంటర్లు నడుపుకుంటుంటే. విద్యార్థులు సమ్మెలు చేస్తూ, ధర్నాలు నడుపుతూ కాలం గడిపేస్తున్నారు. వారిని అదుపు చేయడంలో మేనేజిమెంట్ చేతులు వెల్లికిల వేసింది. పార్ట్ టైం లెక్చరర్లంటే పిల్లలకు అలుసు. యాజమాన్యంపై వచ్చే ఆరోపణలు, ప్రచారాలూ వారిలో చులకన భావం పెంచాయి. ఫలితం - క్రమశిక్షణా రాహిత్యం; ఫలితాలు పల్చబడడం; కాలేజి భ్రష్టుపట్టి పోవడం!

ఈసారి రామచంద్రారెడ్డి గారు ఏదో ఒక నిర్ణయం సీరియస్‌గా తీసుకోవాలనే సంకల్పంతో కాబోలు ఏకంగా మూడు రోజుల సమావేశం జరిపారు. త్రిపుర ఛీఫ్ సెక్రటరీగా రిటైరైన ఒక నాటి నెల్లూరు కలెక్టర్ శ్రీ ఎస్‌ఆర్ శంకరన్‌ను ప్రత్యేకంగా పిల్చారు. శంకరన్ గారు కాలేజి నిర్వహణ బాధ్యత తీసుకుంటారన్న ఆశ డిఆర్‌లో వుండినట్లుంది; కాని ఆయన జనం పున్యాసాలన్నీ విని, పాలకవర్గం సరిగా కృషిచేస్తే చిన్న చిన్న విషయాలు సరిదిద్దుకోవడం పెద్ద కష్టం కాదని తెల్పి చెప్పి, చల్లగా వెళ్లిపోయారు. బాధ్యత స్వీకరించే స్పందనే చూపలేదు. లెక్చరర్లు కోచింగ్ సెంటర్లలో పనిచేయడాన్ని నిషేధించాలని; 75 శాతం అటెండెన్సు నిర్బంధించాలని; మధ్య మధ్యలో పరీక్షలు పెట్టి, ఇళ్లకు ప్రోగ్రస్ రిపోర్టు పంపాలని; క్రమశిక్షణ తప్పిన వారిపై ఎప్పటి కప్పుడే కఠిన చర్య తీసుకోవాలని సమావేశాల్లో నిర్ణయించారు.

అయితే ఇవన్నీ ప్రతి ఏటా చేసే తీర్మానాలే! మెనేజిమెంట్‌లో వాటిని ఆచరణకు తెచ్చే సత్తా లేకపోవడమే అసలు సమస్య. పాలక వర్గంలో ఏ ఇద్దరి మధ్యా పొత్తులేదు. వారి మాట ప్రిన్సిపల్ పట్టించుకోడు; ప్రిన్సిపల్ మాటను లెక్చరర్లు చెవిదాకా కూడా రానివ్వరు; ఆఫీసు సిబ్బంది లెక్క చేయరు; వీళ్లెవరి మీదా విద్యార్థులకు గురిలేదు. గౌరవమసలే లేదు. విద్యార్థులలోనూ ఎన్నో వర్గాలు, చీలికలు, పరస్పరం అసూయా ద్వేషాలు . ఈ వాతావరణంలో కాలేజి బాగుపడేదెండి? కాలేజి వైభవానికి కావలసింది మీటింగులు, తీర్మానాలు కాదు;సమర్థుడైన ప్రిన్సిపల్! పాలక వర్గం తమ లోపాలు గుర్తెరిగి, సమర్థుడైన ప్రిన్సిపల్‌కు బాధ్యత అప్పచెప్పి.


**1988 మోడల్ స్టాండర్డ్ 20**

డెలవరీ వ్యాన్ అమ్మబడును

బండి కొండారెడ్డి

నిర్మల నట్ పౌడర్ మ్యా. కం. నెల్లూరు

ఫోన్స్: 23795, 23796



### గూడూరు సబ్ కోర్టులో

E.P. No. 35/91 : : O.S. No. 123/91

వేమారెడ్డి సుందర రామిరెడ్డి - D.H.R

Vs

పెల్లేటి వెంకట సుబ్బారెడ్డి - J.D.R

పై నంబరు E.P. లోని DHR డిక్రీ బాకీని రాబట్టు కొను నిమిత్తం JDR తాలూకు స్థిరాస్తిని 19.4.93 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో వేలం వేయబడును.

### షెడ్యూలు

నెల్లూరు రి.డి. గూడూరు సబ్ రిజిష్ట్రేషను తూర్పు గూడూరు గ్రామంలో JDR తాలూకు స్థిరాస్తి వివరం.

| వ.నం. | పట్టానం. | సనం. | పూర్తి విస్తీర్ణం | బాపత్తు | Hectors |
|---|---|---|---|---|---|
| 1. | 607 | 809 | య. 5.13 సెంట్లు | మాగాణి | 0.205 |
| 2. | 607 | 810 | య. 6.39 సెంట్లు | మాగాణి | 0.256 |
| 3. | - | 812A | య. 3.96 సెంట్లు | మాగాణి | 0.158 |
| | | కుల్లు | య. 15.48 సెంట్లు | | |

యిందులో సమిష్టన య 1.72 సెట్లు మాత్రం హక్కు యిందుకు హద్దులు

తూర్పు: ముత్యాల వాగు; దక్షిణం: కోడూరు వెంకట నరసారెడ్డి వగైరాలు; పడమర: ఐరిగేషను పంట కాలువ; ఉత్తరం: పాష్షాను సాహెబు మరియు ఐరిగేషను పంట కాలువ

D.H.R. Value Rs. 7,500/- Amine Value Rs. 1,54,800/-

**C.V. Subba Reddy**, Advocate for the D.H.R


# పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని మా నేత

## సోమిరెడ్డి రాజగోపాల రెడ్డి గారు

(శ్రీనివాస మహల్ రాజయ్య)



కీర్తిశేషులై ఏప్రెల్ 6 తేదికి పది సంవత్సరాలు నిండాయి

ఈ సంతాపదినం సందర్భంలో ఆ పుణ్యమూర్తిని

సంస్మరిస్తూ వారి పవిత్రాత్మకు

భక్త్యంజలి ఘటిస్తున్నాము.


సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు

# రావూస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

Ph: 26046, 363 (Venkatachalam)

G.N.T. రోడ్డు, బుజబుజనెల్లూరు, చెముడుగుంట పోస్ట్, (బాలాజీ స్టీల్స్ దగ్గర)

**అత్యుత్తమ శిక్షణ** | **అపూర్వ ఫలితాలు** | **ఆధునిక వసతులు**



1983 సం.లో స్థాపించబడి ఇంటర్మీడియట్, ఎంసెట్‌లకు ఉత్తమ విద్యాబోధన చేస్తూ, ఉత్తమ ర్యాంకులను సాధిస్తూ, అత్యుత్తమ విద్యా సంస్థగా 'రావూస్ కోచింగ్ సెంటర్' పేరొందింది. అదే 'రావూస్' ఆధ్వర్యంలో "రావూస్ రెసిడెన్షియల్ కాలేజి" నెల్లూరుకు 7 కి.మీ. దూరంలో రణగొణ ధ్వనులకు దూరంగా, ప్రశాంత వాతావరణంలో నెలకొల్పబడింది. అనుభవజ్ఞులైన ఉత్తమ అధ్యాపకులచే సుశిక్షణ, రెసిడెన్షియల్ వార్డన్‌లచే పర్యవేక్షణ, చక్కని లేబరేటరీ సౌకర్యం, మంచి లైబ్రరీ మరియు అన్ని వసతులు కలవు.

**జూనియర్ ఇంటర్:** M.P. & Bi.P. (T.M. & E.M) లకు అడ్మిషన్లు ప్రారంభమైనవి. రూ. 30/- M.O./D.D. పంపి అప్లికేషను, ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

**సీనియర్ ఇంటర్:** క్లాసులు జూన్ 1 నుండి ప్రారంభం.

**NOTE:** ఇతర కాలేజీలలో జూనియర్ ఇంటర్ చదివి, సీనియర్ ఇంటరు మా కాలేజీలో చేరుటకు ప్రవేశము కలదు. -

**ఫీజు వివరాలు:** ఇంటర్, ఎంసెట్–మెటీరియల్‌తో సహా శిక్షణ, వసతి, భోజనము, పర్యవేక్షణతో మొత్తం ఫీజు కేవలం రూ.15,000/- మాత్రమే. ఫీజు 3 వాయిదాలలో చెల్లించవచ్చు.

మెరిట్ విద్యార్థులకు రాయితీలు: 10 వ తరగతి స్టేట్ ర్యాంకులలో 10 లోపు ర్యాంకు పొందిన వారికి శిక్షణ, భోజనం, వసతి ఉచితం. - 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రు. 2,000/-, 450 మార్కులు సాధించిన వారికి రు. 1,500/- 400 మార్కులు సాధించిన వారికి రు. 1,000/-ఫీజు మినహాయింపులు ఉంటాయి.

**NOTE:** ఇంటర్‌లో మెరిట్ స్కాలర్ షిప్ ఇవ్వబడును.

# రావూస్ కోచింగ్ సెంటర్.

స్థాపితం : 1983

వి.ఆర్.సి. ఎదురుగా, చాకలివీధి, నెల్లూరు – 1, ఫోన్స్ : 26046, 237x1

## గత 10 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలందిస్తున్న విద్యా సంస్థ

సీనియర్ ఇంటర్ M.P. & Bi.P. (T.M. & E.M) అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ఏప్రెల్ **28** నుండి ప్రారంభం.
జూనియర్ ఇంటర్ M.P. & Bi.P. (T.M. & E.M.) అడ్మిషన్లు ఏప్రెల్ 19 నుండి జరుగును. క్లాసులు **మే 17** నుండి ప్రారంభం.
గత సంవత్సరాల వలనే ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 25 యూనిట్ పరీక్షలు నిర్వహించబడును.
సీనియర్ ఇంటర్ సిలబస్ సెప్టెంబర్ ఆఖరుకు పూర్తి చేసి అక్టోబరు నుండి EAMCET కోచింగ్ యివ్వబడును.

**NOTE:** ముందుగానే అడ్మిషన్ తీసుకొని స్టడీ మెటీరియల్ పొందవచ్చును.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.